నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం 6 మార్చి 2024 పేజీలు 10
అమరావతి
గుంటూరు, కృష్ణా



బీసీల దశ దిశ మార్చేందుకే..

# డిక్లరేషన్

● 50ఏళ్లకే పింఛను ● బీసీ కులాలు ఐక్యంగా ఉండాలి ● బీసీ డిక్లరేషన్ విడుదల చేసిన చంద్రబాబు, పవన్

● బీసీలు బలహీన వర్గాలు కాదు బలమైన వర్గాలు ● పెళ్లి కానుక రూ. లక్షకు పెంపు

● శాశ్వత కులధ్రీకరణ పత్రాలు జారీ చేస్తాం : బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చంద్రబాబు, పవన్

2లో

నాపై నమోదైన కేసుల

## వివరాలివ్వండి

డీజీపీకి చంద్రబాబు లేఖ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నామినేషన్‌లో పొందుపరిచేందుకు తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పోలీసు శాఖను కోరారు. ఈ మేరకు డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు. 2019 తర్వాత వివిధ జిల్లాల్లో తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనపై అక్రమ కేసులు పెట్టారని.. ఈ క్రమంలో 2019 నుంచి నమోదైన కేసుల వివరాలు తెలపాలని 2

## విద్యకు అధిక ప్రాధాన్యం



జగనన్న నాడు నేడు పదకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారు

కోటి రూపాయల నిధులతో నిర్మించిన అదనపు గదులు ప్రారంభం

**జగ్గయ్యపేట టౌన్, మార్చి 5, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు పరుస్తూ సర్కారు బడులను మన బడి నాడు-నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తూ వందల కోట్ల రూపాయలతో ● 2లో..



నిబంధనల మేరకు..

## ఈవీఎంల వినియోగం

జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 5, మేజర్ న్యూస్ :** జిల్లాలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలను చైతన్యవంతులను చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు ఈసీఐ నిబంధనలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలను ఉపయోగిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు, మిగతా 2లో



నియమావళి అనుసరించే

## ఇంటర్ పరీక్షలు

ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు

పరీక్షల నిర్వహణ పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మంగళవారం స్థానిక లేడీ యాంప్తిల్ జూనియర్ కళాశాల సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయని అన్నారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక లేడీ యాంప్తిల్ కళాశాలలో పరీక్షల నిర్వహణ పరిశీలించినట్లు తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు 59 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వివరాలు 2లో...

# డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్లలో భారీ ఉల్లంఘనలు



**విజయవాడ, మార్చి 5, మేజర్ న్యూస్ :** ప్రముఖ అంతర్జాతీయ రోడ్డు భద్రతా నిపుణుడు, కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ రహదారి భద్రతా మండలి సభ్యుడు డాక్టర్ కమల్ సోయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న ఒక సమస్యను వెలుగులోకి తెచ్చారు. రవాణా శాఖ కేవలం డిజిటల్ డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను జారీచేయడం స్థాపిత చట్టాలు, మార్గదర్శకాలను ఉల్లంఘిస్తోందని ఇది రహదారి భద్రత, చట్టపరమైన సమ్మతికి తీవ్రమైన ముప్పును కలిగిస్తుందని ప్రముఖ అంతర్జాతీయ రోడ్డు భద్రతా నిపుణుడు, కేంద్రప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ రహదారి భద్రతా మండలి సభ్యుడు డాక్టర్ కమల్ సోయ్ అన్నారు. మంగళ వారం గాంధీ నగర్‌లోని ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తుందన్నారు. రవాణా నిర్వహణ, రహదారి భద్రత, మౌలిక సదుపాయాల నిర్వహణలో విస్తృతమైన నేపథ్యం ఉన్న డాక్టర్ సోయి ప్రజల భద్రత, శ్రేయస్సును నిర్ధారించడానికి సమర్థ విధానాలు, వాటి అమలు కోసం వాదించడానికి గట్టిగా కట్టుబడి ఉన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను భౌతిక రూపంలో (లామినేటెడ్ కార్డు లేదా స్మార్ట్ కార్డు) జారీ చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా, ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ చట్టపరమైన,-పత్రాలను జారీ చేస్తూనే ఉందని విమర్శించారు. సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్, 1989లో పేర్కొన్న విధంగా డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను భౌతిక రూపంలో జారీ చేయాల్సిన చట్టపరమైన ఆవశ్యకతను డాక్టర్ సోయి నొక్కి చెప్పారు. 2023 జూలై 18, 2024 ఫిబ్రవరి 9 తేదీలలో మోర్త్ జారీచేసిన వివరణలు ఈ నిబంధనలను పాటించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెబుతున్నాయి, లామినేటెడ్ కార్డ్-టైప్ డాక్యుమెంట్ల ఆవశ్యకతను అవి పునరుద్ఘాటించాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి డాక్టర్ 7సోయ్ నిరంతర ప్రయత్నాలలో 2023 జూలై 29, 2023 నవంబర్ 4న ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖకు చట్టపరమైన ఆదేశాలు, మోర్త్ మార్గదర్శకాలను పాటించాలని కోరుతూ చేసిన విజ్ఞప్తులు చేశామన్నారు. అయితే నిబంధనలను ఉల్లంఘిస్తూ కేవలం డిజిటల్ పత్రాలను మాత్రమే ఆ శాఖ జారీచేయడం కొనసాగిస్తోందన్నారు. ఈ పరిణామాల దృష్ట్యా ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ఈ క్లిష్టమైన సమస్యను ఎత్తిచూపాలని, తక్షణ దిద్దుబాటు చర్యలు తీసుకునేలా ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖతో సంప్రదింపులు జరపాలని డాక్టర్ సోయ్ కోరుతున్నారు. (ఎ) డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను భౌతిక రూపంలో (చిప్తో గానీ, లేకుండా గానీ) జారీ చేయడం. (బి) డిజిలాకర్ వంటి ప్లాట్ ఫాంలలో సురక్షితంగా ఉంచడానికి భౌతిక పత్రాలతో పాటు డిజిటల్ డాక్యుమెంట్లను ఆధునిక పద్ధతులకు అనుగుణంగా జారీ చేయడం. రోడ్డు భద్రత విషయంలో డాక్టర్ సోయి అచంచలమైన అంకితభావం ఆంధ్రప్రదేశ్ రోడ్లపై ప్రాణాలను, చట్టపరమైన సమగ్రతను కాపాడుతూ, ఈ చట్టవిరుద్ధ ఆచారాన్ని పరిష్కరించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతుందని తెలిపారు. కోసం, Email:kamaljsoi@gmail.com మొబైల్: 9815033333 సంప్రదించాలన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం : గవర్నర్ శంకర గుప్తా




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకమని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జె.ఎన్.శంకర గుప్తా అన్నారు. చల్లపల్లి క్లబ్కు గవర్నర్ అధికారిక పర్యటన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక లయన్స్ మల్టీపర్పస్ సర్వీస్ సెంటర్లో జరిగిన సభలో గవర్నర్ శంకర గుప్తా మాట్లాడుతూ, క్రమశిక్షణ, ప్రణాళికతో సేవా కార్యక్రమాలు నిర్వహించటంలో చల్లపల్లి లయనక్లబ్కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీఆర్కే నగర్ సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రపంచ దేశాల్లో లయన్ల క్లబ్ విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. క్లబ్ అధ్యక్షులు మోపిదేవి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వైపీసీ.ప్రసాద్, ఆర్వీ విజయ్బాబు, జీఎంటీ కోఆర్డినేటర్ రవీంద్ర, డీసీ దుట్టా శ్రీనివాసరావు, జడ్సీ సత్యరామకృష్ణ, ఎన్వివి.ప్రసాద్, క్లబ్ కార్యదర్శి రాయపాటి రాధాకృష్ణ, కోశాధికారి నర్రా సాయిబాబు, క్లబ్ పెద్దలు తగిరిశ సాంబశివరావు, ఎస్ఏ. భాషా, కోసూరు శివాజీ, కొల్లిపర మధు, అడపా గురవయ్య, దుబ్బుల సాంబశివరావు, ముమ్మనేని నానీ,కాట్రగడ్డ రామ్మోహన రావు, వరదా హరిగోపాల్, ఎంవి. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# కౌతవరంలో ఎమ్మెల్యే కొడాలి నాని పర్యటన

### రూ.61.80లక్షలతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి నాని మంగళవారం సాయంత్రం పర్యటించారు. గ్రామస్తులు, వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ర్యాలీగా గ్రామంలో పర్యటించారు. ముందుగా రూ.61.80లక్షలతో గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్ర భవనాలను ఎమ్మెల్యే కొడాలి నాని ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, స్వర్గీయ వైయస్సార్,ఎన్టీఆర్, సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాలకు ఎమ్మెల్యే కొడాలి నాని పూలమాలలతో ఘన నివాళులర్పించారు. దారి పొడవున మంగళ హారతులు,పూలమాలలతో మహిళలు ప్రజానీకం ఎమ్మెల్యే నానికు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన సాతులూరి అవినాష్ అనే యువకుడికి ఎమ్మెల్యే కొడాలి నాని 3 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. అశేష జనవాహిని మధ్య గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి నాని తన పర్యటన కొనసాగిస్తున్నారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని గ్రామ పర్యటనలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఎంపీపీ కొడాలి సురేష్,మండల వైసీపీ కన్వీనర్ సాయన రవి, కౌతవరం పిఏసిఎస్ డైరెక్టర్ వడ్లమూడి చిన్ని, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ పడమట సుజాత ఎంపీటీసీలు ఈడే లక్ష్మి, చీర దుర్గాభవాని, మండా దిలీప్, మెరుగు నాగేంద్రం, సర్పంచ్ వీర్నాల లక్షణరావు, మండల వైఎస్సార్ సీపీ నాయకులు బాడిగ నాని, కొండపల్లి కుమార్ రెడ్డి, మహమ్మద్ ఖాసిం ఆబు, మట్టా కమల, కనుమూరి రామిరెడ్డి, గిరాడ లక్ష్మి, దుగ్గిరాల శేషు, కోటప్రోలు నాగు, మండల యూత్ అధ్యక్షుడు గుదే రవి, మండల సోషల్ మీడియా కోకోన్వినర్ వాలి ప్రవీణ్, ముక్కు సోమేశ్వరరావు, అల్లు రామంజనేయులు, ఈడే నాంచారయ్య, పిన్నమనేని రాఘవేంద్ర, సాయన హరి, కోటప్రోలు బాబురావు, శేషం గోపి,గిరి బాబాయ్, చంద్రాల సర్పంచ్ కాలిశెట్టి అర్జున్ రావు,నిమ్మగడ్డ కుటుంబరావు,అల్లూరి ఆంజనేయులు, కొడాలి సుధాకర్, కిషోర్ నాయుడు, బెజవాడ దుర్గారావు, కొనాల లుదర్, రెమల్లి ప్రసాద్ బెజవాడ వెంకటేష్, వంగ రాజేష్, చిన్నం నాగేశ్వరరావు, నత్త క్రాంతి కుమార్, సింగవరపు కృష్ణ ప్రసాద్, బేతాళ వినోద్, తోకల పండు, జోగి లక్ష్మీనారాయణ, చిన్నం అలెగ్జాండర్, పెనుమాల రంగారావు, దోమతోటి గోపి, పురిటిపాటి అరుణ రెడ్డి, పామర్తి సత్యనారాయణ, ఎండీ బాజీ, కుంచ పర్తి సాయి, ముత్యాల సాంబయ్య, గుంటూరు రమేష్, పాగోలు సాయి శంకర్, మద్దాల శ్యామ్, మత్తి తంబి, తోకల వెంకటేశ్వరరావు, మద్దాల సురేష్, పొనకళ్ళ సాయి, లీలా ప్రసాద్, గాలంకి నాగేంద్రం, పాలడుగు రాంప్రసాద్, వల్లూరుపల్లి సుధాకర్, కసుకుర్తి బాబ్జి, తాళ్లూరి మాధవ్, భద్రరెడ్డి, మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్.ఎస్.డీ.సీ భవనం ప్రారంభం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** పాలిటెక్నిక్ కళాశాలలో నూతనంగా నిర్మించిన ఏపీ ఎస్.ఎస్.డీ.సీ(స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్) భవనాన్ని మంగళవారం ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ ప్రారంభించారు.

## ప్రెస్టేజ్ నకిలీ ఉత్పత్తుల అమ్మకాలపై అప్రమత్తంగా ఉండాలి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని కిచెన్ ఉపకరణాల తయారీలో అగ్రగామిగా ఉన్న టీటీకే ప్రెస్టీజ్ లిమిటెడ్, ప్రెస్టీజ్ బ్రాండ్ పేరుతో గణనీయమైన స్థాయిలో నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తున్నందుకు టిటికే ప్రెస్టీజ్ ప్రతినిధి కొణిపాకల గోపిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. కొణిపాకల గోపి ప్రెస్టీజ్ బ్రాండ్ పేరుతో నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి. నారాయణమ్మ (ఎస్ఐ) గరికిముఖ్ వినోద్ (ఇన్వెస్టిగేటర్) ఈ విషయాన్ని దర్యాప్తు చేశారన్నారు. విజయవాడలో మెసర్స్ సుజాత మెటల్ అనే హోల్ సేల్ సప్లైయింగ్ యూనిట్ నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు వారు కనుగొన్నారు. ఈ యూనిట్ మొత్తం 212 డూప్లికేట్ ప్రెస్టీజ్ పాపులర్ విజిల్స్, 296 డూప్లికేట్ ప్రెస్టీజ్ డీలక్స్ విజిల్స్, 65 ప్రెస్టీజ్ ట్రేడ్ మార్క్ కలిగిన మిక్సర్ జా ర్లను కలిగి ఉందన్నారు. పి.నారాయణమ్మ (విచారణ అధికారి) తన పోలీసు అధికారుల బృందంతో కలిసి, సుజాత మెటల్ యజమాని కొణిపాకల గోపి నకిలీ ఉత్పత్తుల అమ్మకం సరఫరాలో పాల్గొన్నట్లు నిర్ధా రించారన్నారు. ఆంధ్రప్రదేశ్లోని విజయవాడలో సెక్షన్లు 63, 65 కాపీరైట్ చట్టం 1957 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయబడిందన్నారు."ప్రెస్టీజ్" బ్రాండ్ను కలిగి ఉన్న వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు, ముఖ్యంగా నకిలీ ఉత్పత్తులకు సంబంధించిన విషయంపై జాగ్రత్త వహించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు.

## కెయూ పరిశోధనా విద్యార్థికి ఫెలోషిప్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగం పరిశోధనా విద్యార్థి ఎం నిషాంత్ జాతీయ పరిశోధన ఫెలోషిప్ కు అర్హత సాధించాడు. నిషాంతను ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి, రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు అభినందించారు. ఆఫ్రికా దేశాల్లో నల్ల జాతీయులు (బ్లాక్స్) పట్ల చూపుతున్న వివక్షత పై చేసిన పోరాటానికి గాను నోబుల్ బహుమతి పొందిన టాంజానియా దేశస్థుడు అబ్దుల్ రజాక్ గున్ రహ్ పై డా. బి. రాజు పర్యవేక్షణలో నిశాంత్ పరిశోధన చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో పరిశోధనా విభాగం సమన్వయకర్త డా ఎన్ ఉషా, పరీక్షల నియంత్రణ అధికారి డా. కిరణ్ కుమార్, సిడిసి డీన్ డా. రామ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## జగ్గయ్యపేట పురపాలక సంఘం - ఎన్టీఆర్ జిల్లా,
## ఇ-ప్రొక్యూరుమెంట్ టెండర్ నోటీసు

Roc No: General Fund /2024/E1, Dt: 05.03.2024.

జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిదిలోకు సంబందించి 9 పనులకు రు.35.61 లక్షలు కు జనరల్ ఫండ్ నిదుల సి.సి. రోడ్లు మరియు డ్రైయిన్ లు, గ్రావెల్ ఫిల్లింగ్ కాంపౌండ్ వాల్, వాటర్ ట్యాంకర్, స్విమ్మింగ్ పూల్ నందు సేఫ్టీ మెటీరియల్స్ మరియు CC కామెరాస్ ఏర్పాటు పనులకు సంబందించిన ఇ-ప్రొక్యూరుమెంటు టెండర్లను తేది: 05.03 .2024 తేది నుండి తేది. 11.03.2024 వరకు https://tender.apeprocurement.gov.in/ ద్వారా దాఖలు చేసుకోనవలసినదిగా తెలియజేయడమైనది.

-/Sd
Commissioner,
Jaggayyapet Municipality.



## అభివృద్ధి కార్యక్రమాలకు పేర్ని కిట్టు శంకుస్థాపనలు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి(కిట్టు) శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. నగర పాలక సంస్థ పరిధిలోని 31వ డివిజన్ శారద నగర్‌లో సుమారు 18 లక్షల రూపాయలతో సి సి డ్రైన్ కి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన అనంతరం స్థానిక మూడు స్తంభాల సెంటర్ నుండి హౌసింగ్ బోర్డ్ రింగ్ సెంటర్ వరకు సుమారు 50 లక్షల రూపాయలతో సెంటర్ లైటింగ్ కి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ లు మడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, పట్టణ అధ్యక్షులు షేక్ సిలార్ దాదా, మాజీ డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, 31వ డివిజన్ కార్పొరేటర్ నాగేశ్వరరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల ఇంచార్జ్‌లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైభవంగా కళ్యాణ వెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం



**జగ్గయ్యపేట, మార్చి 5, మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ ప్రాంగణంలో గల శ్రీ భూ సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం రాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి 31 వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవంలో వి.ఎస్.పి రిటైర్డ్ ఉద్యోగ ప్రముఖులు విజయవాడకు చెందిన బి భీమరాజు దుర్గ దంపతులు పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు టిఎల్ఎన్ ఆచార్యులు ( మూర్తి) ఆధ్వర్యంలో తిరునగరి జానకిరామ్ విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన తదితర కళ్యాణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జేఎల్ఎం ఇన్చార్జ్ బి యు వి ఎన్ రాజు దంపతులు వి ఎస్ పి ఉద్యోగ ప్రముఖులు పి ఆర్ కె రాజు జె వి ఎస్ డి ప్రసాద్, హరికృష్ణ, వి ఆంజనేయులు తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

## సొంత ఇల్లు లేని పేదవారు ఉండకూడదు





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో సర్నాల తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పేదవారు ఎవరు కూడా సొంత ఇల్లు లేని వారు ఉండకూడదని, ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అర్హులైనా ప్రతి అక్కా చెల్లెమ్మలకు ఇళ్ళ పట్టాలు ఇవటంతో పాటు.. ఆ పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి కూడా ఇవటం జరుగుతుంది అని తెలియజేశారు. అంతే కాకుండా మన అందరి కష్టాలు పాదయాత్రలో చూసిన వై.యస్.జగన్మో హన్ రెడ్డి ప్రతి పేదవారి మోములో ఆనందం చూడటానికి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అక్కచెల్లెమ్మలకు ఏ కష్టం రాకూడదు అనే ఉద్దేశ్యంతోనే నవరత్నాలు అనే పథకాలను ప్రవేశపెట్టటం జరిగిందని.. ప్రవేశ పెట్టటం మాత్రమే కాదువాటన్నిటినీ అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డిది మాత్రమే అని కొనియాడారు. కాబట్టి మనం అందరం మళ్ళీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సి న భాధ్యత మనందరి పై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలలో ఉన్నా నాయకులు, కార్యకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.



# జగనన్న పాలనలోనే ప్రతి గడపకు మేలు..





### ప్రజలు మరోసారి ఆశీర్వదించాలి..

### ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు

**చందర్లపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని ఏటూరు గ్రామంలో "గడప గడపకు –మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ – ప్రజల సమస్యలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం, పార్టీ, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో ఆ పార్టీ నాయకులు సూచించిన వారికి మాత్రమే.. పథకాలను అందించే వారిని, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మాత్రం అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. గ్రామ సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థ, ఆర్బికే సెంటర్లు, మనబడి నాడు నేడు, లక్షల సంఖ్యలో ఇళ్ళ పట్టాలు రైతులకు రైతు భరోసా కేంద్రాలు పంపిణీ, వైయస్సార్ సున్నా వడ్డీ పథకం, జగనన్న మోడల్ కాలనీలు, అమ్మ ఒడి, విద్యా కానుక, ఉన్నత కులాల్లోని నిరుపేదలకు ఆర్థికసాయం అందించటం, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. ఇటువంటి సీఎం తిరిగి మళ్లీ అధికారంలోకి రావాలని.. అందరూ సీఎం జగనన్నను ఆశీర్వదించాలని రెండవసారి సీఎం పీఠం ఎక్కించాలని ప్రతి ఒక్కరు కూడా సీఎంని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కోరారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.




## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీఓ సమీక్ష

**నందిగామ, మార్చి 5, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కెవిఆర్ కళాశాలలో ఏ. రవీంద్ర రావు, ఈఆర్వో ఆర్డీవో 83–నందిగామ (ఎస్సీ) నియోజకవర్గ పరిధిలో గల అన్ని రాజకీయ పార్టీల కు సంబందించిన ప్రతినిధులకు నియోజకవర్గ లెవెల్ మాస్టర్ ట్రైనర్ల చేత ఎన్నికల నియామవళి వివిధ విషయాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు 83–నందిగామ (ఎస్సీ) నియోజకవర్గం సంబంధించి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, మాస్టర్ ట్రైనర్ లు, షేక్. ఇస్మాయిల్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి మోములో చిరునవ్వు చూడటమే జగన్ లక్ష్యం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని, మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త సర్నాల తిరు పతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ. ఈ రాష్ట్రంలో పేదవారు ఎవరు కూడా సొంత ఇల్లు లేని వారు ఉండకూడదు అని మన ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి అర్హులు అయినా ప్రతి అక్కా చెల్లెమ్మలకు ఇళ్ళ పట్టాలు ఇవటంతో పాటు. ఆ పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి కూడా ఇవటం జరుగుతుంది అని తెలియజేశారు. అంతే కాకుండా.మన అందరి కష్టాలు పాదయాత్రలో చూసిన మన ముఖ్యమంత్రి వై.యస్. జగన్మో హన్ రెడ్డి ప్రతి పేదవారి మోములో ఆనందం చూడటానికి ఈ రాష్ట్రంలో ఉ న్నటువంటి అక్కచెల్లెమ్మలకు ఏ కష్టం రాకూడదు అనే ఉద్దేశ్యంతోనే నవర త్నాలు అనే పథకాలను ప్రవేశపెట్టటం జరిగిందని. ప్రవేశ పెట్టటం మాత్రమే కాదు. వాటన్నిటినీ అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డిది మాత్రమే అని కొనియాడారు. కాబట్టి మనం అందరం మళ్ళీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్. జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన భాధ్యత మనందరి పై ఉందని తెలియజేస్తూ. అలానే కేశినేని నాని అన్నను, నన్ను మీరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలలో ఉన్నా నాయకులు, కార్యకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు, సోషల్ మీడియా వారియర్స్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## బేడా(బుడగ)జంగం అధ్యక్షుడిగా వాకలయ్య, ఉపాధ్యక్షుడిగా విజయ రాజు నియామకం



**పెడన, మేజర్ న్యూస్ :** మండల, పట్టణ బేడా(బుడగ)జంగం సంఘం వెల్ఫేర్ సొసైటీ కమిటీ అధ్యక్షుడిగా పస్తం వాకలయ్య, ఉపాధ్యక్షుడిగా సిరిగిరి విజయరాజు లను నియమించినట్టు బి బి జె సంఘం పెద్దలు తెలిపారు. ఈ మేరకు పట్టణంలో గల బేడ బుడగ జంగం వెల్ఫేర్ సొసైటీ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం బేడా (బుడగ )జంగం యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు గా పస్తం వాకలయ్యని ఉపాధ్యక్షుడిగా సిరిగిరి విజయరాజులను ఎన్నుకున్నామన్నారు. అనంతరం అధ్యక్షులు వాకలయ్య మాట్లాడుతూ బేడా(బుడగ)జంగం సంఘం పెద్దలు, ప్రజలు ఈ కమిటీలో నన్ను ఎన్నుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అంతేగాక తమ కుల అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఎప్పుడు ఎవరికి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తనపై ఇంతటి బరువు బాధ్యతలు పెట్టినందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం తనను ఎన్నుకున్న తమ కుల సంఘం పెద్దలకు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షుడు విజయ రాజు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే తమ కులానికి సంబంధించిన పెద్ద పదవిని తనకు ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

తమ కుల పెద్దల సహాయ సహకారాలతో అధ్యక్షుని సహాయ సహకారాలతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు తగినట్లు ఈ కమిటీని ముందుకు తీసుకుని వెళ్ళే విధంగా ఈ పదవికి అన్ని రకాలుగా న్యాయం చేసి ఈ బేడా(బుడగ)జంగం కమిటీ కోసం అహర్నిశలు కష్టపడతామని అధ్యక్ష,ఉపాధ్యక్షులు తెలిపారు. ఈ కమిటీలో సెక్రటరీగా పస్తం పైడేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ బైలపాటి నాని, కోశాధికారి పస్తం అబ్రహం,సలహాదారులు పస్తం మహాలక్షుముడు, బైలపాటి తుకరం, సభ్యులు పుట్ట సురేష్, కళ్యాణి దాసు, పస్తం సుందరబాబు, టేకు రాజశేఖర్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బేడా(బుడగ)జంగం హక్కుల పోరాట సమితి కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ సిరిగిరి నాంచారయ్య కమిటీ పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జనసేన కలయికతో అభివృద్ధి చేసి చూపిస్తాం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : టిడిపి జనసేన కలయికతో అభివృద్ధి అంటే చేసి చూపిస్తామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాదెండ్ల మనోహార్ అన్నారు .తెనాలి నియోజకవర్గం కొలకలూరు పరిధిలో ఉన్న దుగ్గిరాల అలీ నగర్ లోని 13వ వార్డు ముస్లింలను మనోహార్ కలిసి మాట్లాడారు .వార్డులో గడపగడపకు వెళ్లి మహిళలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు వైసీపీ ప్రభుత్వంతో విసిగిపోయారని మార్పు కోరు కుంటున్నారన్నారు. టిడిపి జనసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులకు వచ్చిన వెంటనే మంగళగిరి తెనాలి మధ్య నాలు గు లైన్ల రోడ్డుగా పూర్తిస్థాయిలో నిర్మిస్తామన్నారు. రోడ్లు సరిగా లేకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారాయని, ఇటీవ లే కటివరం వద్ద ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయిన సంఘటన తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ నాయకులు నారా లోకేష్ తో మాట్లాడమని కొలకలూరు గ్రామ పంచాయతీలో ఉన్నప్పటికీ శివారులో ఉండటం కారణంగా ప్రభుత్వం నుంచి రావలసిన స్థాయిలో అభివృద్ధి నిధులు రాలేద న్నారు .ముస్లింలు ఎప్పటినుంచి స్మశాన వాటిక వెళ్లే మార్గంలో నిర్మాణం చేయాలని కోరడంపై తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణం చేపడతామన్నారు .రోడ్లు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి తగిన రీతిలో అభివృద్ధి చేస్తామన్నారు .అనంతరం గత ఏడాది విద్యుత్తు షాక్ కుగురై కో.లు కుంటున్నా సుభాని కుమారుడు. షా దిక్ ను పరామర్శించారు. 13వ వార్డుకు వచ్చిన మనోహార్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గుడూరు వెంకటరావు ,మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు స్థానిక ముస్లిం నాయకులు యువకులు, పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. తదనంతరం వార్డులో గడపగడపకు వెళ్లి మహిళలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో నాదెండ్ల మనోహార్ వెంట తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

పెదకాకాని మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ ఉప కమిషనర్ దాసర శ్రీరామ వరప్రసాద్, పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవాలయం నందు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 6 నుండి 12వ,తేదీ వరకు జరుగునని, 8వ,తేదీ రాత్రి శివ కళ్యాణము, 10వ, తేదీ సాయంత్రం రథోత్సవం జరుగునని, 11వ, తేదీ చెరువు నందు తెప్పోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వార్లను పెండ్లి కుమార్తెను, పెండ్లి కుమారుడి రూపంలో భక్తులుదర్శనమించుకుం దురని తెలి



పారు. మహాశివరాత్రి ప్రత్యేక ఏర్పాట్లతో భాగంగా దేవాలయ ప్రాంగణము అంతయు ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ, 30 అడుగుల భారీ విద్యుత్ కటౌట్ల లను దేవాలయ ప్రాంగణం వద్ద పెదకాకాని మెయిన్ సెంటర్ నందు ఏర్పాటు చేసినట్లు, విశేష పూలంకరణతో స్వామి, అమ్మవార్ల ద్వారమును అందంగా, ఆలయ ప్రాంగణమంతయు పూలంకరణతో ఏర్పాటు, శ్రీ స్వామి వార్ల కళ్యాణము శాస్త్రోక్తముగా, అత్యంత వైభోపేతంగా నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి దేవాలయమునకు వచ్చి భక్తులకు ఉచిత అన్న ప్రసాదము ఏర్పాటు, మహాశివరాత్రి పర్వదినం నాడు దాతల ద్వారా భక్తులకు ఉచిత ప్రసాద పంపిణీ, పెదకాకాని భర్తకు సంఘము వారిచే మహాశివరాత్రి పర్వతం నాడు ఉదయం 11:00 నుండి అన్న ప్రసాద వితరణ ఆలయమును ఉంచి భక్తులు ఎటువంటి తెలిపారు. వివిధ శాఖల సహకారంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయుటకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలకమండల సభ్యులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పన్నుపై వడ్డీ రాయతీకి 3 వారాలే గడువు - కమిషనర్ కీర్తి చేకూరి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏక మొత్తంగా చెల్లించిన వారికి కల్పించిన వడ్డీ రాయితీ గడువు మరో 3 వారాలు మాత్రమే ఉంటుందని, నగరంలోని పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నగర ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏక మొత్తంగా చెల్లించిన వారికి వడ్డీ రాయితీ ప్రకటించిందని, నగర పజలు ఈ నెలాఖరులోపు తమ ఆస్తి, ఖాళీ స్థల పన్నులు పూర్తిగా చెల్లించి వడ్డీ రాయితిని పొందాలని తెలిపారు. ఏప్రిల్ 1 నుండి పన్ను పై వడ్డీ యధావిధిగా ఉంటుందన్నారు. నగరంలో నిర్మాణంలో భవన యజమానులకు ఖాళీ స్థల పన్ను పై వడ్డీ రాయితీ ప్రకటించడం సదవకాశమని, అలాగే నగరంలో ఖాళీ స్థల పన్ను విధించుకొని, ఇతర రాష్ట్రాలు, దేశాల్లో నివశించే యజమానులు కూడా వడ్డీ మినహాయింపు అవకాశాన్ని తెలియచేయాలని అడ్మిన్ కార్యదర్శులను ఆదేశించామన్నారు. పన్నుపై వడ్డీ రాయితీ ప్రజలకు తెలిసేలా నగరంలోని ప్రధాన సెంటర్స్ లో హోర్డింగ్స్ పై ప్రకటనలు వేయాలని సిటి ప్లానర్ ని, పెద్ద మొత్తంలో నీటి పన్ను ఉండి, బకాయిలు చెల్లించని వారి ట్యాప్ కనెక్షన్ తొలగింపుకు ఒక్కో ఆర్.ఐ.కి ఒక ఫిట్టర్ ని కేటాయించాలని ఎస్.ఈ.ని ఆదేశించామని తెలిపారు. పన్ను చెల్లింపుదార్లకు వీలుగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్ లోని 148 వార్డ్ సచివాలయాల్లో కూడా క్యాష్ కౌంటర్లు పనిచేస్తాయన్నారు. కావున నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# కొలకలూరు గ్రామానికి పదవుల వర్షం



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన పలువురికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పదవులు నియామకమైనాయి.గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ ప్రసాదం భాస్కరరావు కుమారుడు న్యాయవాది సురేష్ వైఎస్సార్సీపీ గ్రామ అధ్యక్షులుగా,యువజన విభాగం మండల ఉపాధ్యక్షులుగా మల్లవరపు భరత్,యువజన విభాగం గ్రామ అధ్యక్షులుగా కోలంటి దాసు,టీమ్ శివన్న విభాగం మండల ఉపాధ్యక్షులుగా సుద్దపల్లి నవీన్ లకు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అవకాశం కల్పించి ఇటీవల ప్రమాణ స్వీకారలు కూడా చేయించారు.నియోజకవర్గంలో మేజర్ గ్రామమైన కొలకలూరుకి పదవులు రావడం హర్షణీయమని పలువురు వృక్తం చేస్తున్నారు.అదేవిధంగా మైనార్టీకి చెందిన షేక్ అజ్గర్ అలీకి యువజన విభాగం మండల కార్యదర్శిగా,సయ్యద్ ఖాషీద్ బాషాకి విద్యార్థి విభాగం మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైనారు.ఎమ్మెల్యే శివకుమార్ నేతృత్వంలో గ్రామానికి పదవుల విషయంలో పెద్దపీట వేశారని వేశారని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

# ఈ నెల 7 న కాంగ్రెస్ న్యాయ సాధన సభ వాయిదా



తుళ్లూరు మేజర్ న్యూస్ : ఈనెల 7వ తేదీన కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదా కోసం తలపెట్టిన న్యాయ సాధన సభ వాయిదా వేసినట్లు అమరావతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని సురేష్ తెలిపారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏదవ తారీఖున జరగబోయే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జరపబోయే రాజధాని న్యాయ సదస్సు భారీ బహిరంగ సభ శివరాత్రి పండుగ సందర్భముగా వాయిదా వేయట జరిగిందన్నారు త్వరలోనే సభ జరగబోయే తేదీని అధిష్ఠానం ఖరారు చేస్తుంది అని తెలిపారు.

# ఐదవ రోజుకు చేరిన పసుపు రైతులు రిలే నిరాహార దీక్షలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల రైలు పేటలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో అగ్నిప్రమాదం జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఐదో రోజున దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట పసుపు రైతులు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు .పసుపు రైతులు రిలే నిరాహార దీక్షల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పసుపు రైతు సంఘం కన్వీనర్ జొన్న శివశంకర్ ,జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పాశం రామారావు లుహాజరై రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మాజీ శాసనసభ్యులు ముమ్మ నేని వెంకటసుబ్బయ్య, జిల్లా రైతు ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి,బాపట్ల జిల్లా రైతు సంఘం నాయకులు వేములపల్లి వెంకట రామయ్య ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, మండల నాయకులు యార్లగడ్డ బ్రహ్మేశ్వర రావు ,సిహెచ్ పోతరాజు ,రైతులు పుల్లారావు సురేష్, రమేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసి బాధిత కుటుంబం



గుంటూరు, మేజర్ న్యూస్ : కొల్లిపర మండలం తూములూరు గ్రామంలో ఫిబ్రవరి 26 వ తేదీన హత్యకు గురైన ఎస్సీ యువకుడు నాలాది సాంబశివరావు కుటుంబ సభ్యులతో మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మృతుని తల్లి నాలాది విశ్రాంతమ్మ , సోదరుడు మునికుమార్ , అక్క లావణ్య లను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అద్ధైర్యపడవద్దన్నారు. నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్షలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం తరుపున చట్టప్రకారం రిలిఫ్ బెనిఫిట్స్ ను సత్వరమే అందించటం జరుగుతుందని హామీ ఇచ్చారు. మృతుని కుటుంబ సభ్యులకు మానిటరీ రిలిఫ్ రూ. 8,25,000 లలో మొదటి విడతగా 50శాతం రూ.4,12,500/- లను మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మానిటరీ రిలిఫ్ రెండవ విడత 50శాతం ను చార్జిషీటు దాఖలు చేయ్యగానే మంజూరు చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మృతుని తల్లికి పెన్షన్ , ఇతర ప్రయోజనాలను అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదన రావు పాల్గొన్నారు.

## టీడీపీ తోనే బిసిలకు రక్షణ




గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో బీసీలను అధికార వైసిపి అణగదొక్కును తుందని, వారికి రక్షణ కల్పించే విధంగా బిసి రక్షణ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కే దక్కు తుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురు జరుగుతున్న జయహెూ బిసి, బిసి డిక్లరేషన్ ప్రకటన కార్యక్రమానికి నియోజకవర్గ నుండి భారీగా బిసిలు తరలివెళ్లారు. తొలుత వాహనాలకు ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, టీడీపీ నాయకులు గల్లా మాధవి లు జెండా ఊపి వాహనాలు పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిసిల వెన్నువిరిచిన జగన్మోహన్ రెడ్డి ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, బిసిలను ఊచకోత కోసిన జగన్ రెడ్డి ఓటు అనే ఆయుధంతో కోత కొస్తారని హెచ్చరించారు. బీసీలకు రక్షణ చట్టం తీసుకొని రావటం దేశ చరిత్రలోనే ప్రథమం అని, ఈ ఘనత నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని తెలిపారు.

## ఆల్ రౌండర్ గా ఉంటేనే సక్సెస్




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విద్యార్థులు ఆల్ రౌండర్ గా, టీమ్ గా పనిచేసినప్పుడే సక్సెస్ వస్తుందని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పుల్లడిగుంట వద్ద ఉన్న ప్రియదర్శిని ఇన్స్ టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ గ్రౌండ్స్ లో ఫ్రెషర్స్ డే కార్యక్రమం మంగళవారం జరిగింది. ఆ కార్యక్రమానికి డాక్టర్ పెమ్మసానితో పాటు ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ విద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదని, వ్యక్తిగత ప్రేరణ, క్రమశిక్షణ ఉన్న ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకోగలరని చెప్పారు. ప్రతి వ్యక్తి తన చివరి నిమిషంలో ఫలానా పని చేయలేకపోయామని బాధపడకూడదని సూచించారు. ఓటేసే ముందు ప్రతీ ఒక్కరు వ్యక్తిగతంగా ప్రశ్నించుకొని, ఎవరైతే సమాజానికి ఉపయోగపడతారో ఆలోచించి మరీ ఓటేయాలని డా. పెమ్మసాని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ చందు రామారావు, ప్రిన్సిపల్ చందు బాబు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## జయహెూ బీసీ కి తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



పెదకాకాని మేజర్ న్యూస్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా రాష్ట్ర స్థాయి లో తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరుగుతున్న జయహెూ బి సి డిక్లరేషన్ సభకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంగం డైరి చైర్మన్ శ్రీ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరిన పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు సభకు కోలాహలంగా తరలి వెళ్లారు

## స్వర్ణ నంది అవార్డ్ ఉగాది జాతీయ పురస్కారాలు2024కు ధరకాస్తులు ఆహ్వానమ

గుంటూరు మేజర్ న్యూస్ : ఉగాది జాతీయ పురస్కారాలు 2024. సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ రంగాలలో కృషి చేసిన వారు జాతీయ పురస్కారాలు కు ధరఖాస్తు చేసుకోవాలని "విశ్వ కర్మ సేవ ట్రస్ట్". చెరుకూరి సేవ ట్రస్ట్ పురస్కారాలు కమిటీ సభ్యులు శ్రీనివాసులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. తమిళనాడు ,కర్ణాటక, ఒరిశా రాష్ట్రాలకు చెందిన వారు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.లోహ, దారు, కాంస్య,శిల్ప,, స్వర్ణ రూపకారులు, వ్యవసాయం, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, హార్మోనియం, భరత నాట్యం, కూచిపూడి, తోలుబొమ్మలాట, కోలాటం, చిత్రలేఖనం,శిల్పము,నాటకము, జానపదము, మిమిక్రీ, అవదానము. ఆధ్యాత్మిక సేవ. పూజారులు., విద్య. వైద్యము, ఇంద్రజా



లం, ముఖభినయం, హరికథ,,శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి జీవిత చరిత్ర నాటకం,సత్య హరిచంద్ర, బుర్రకథ,ఒగ్గుకథ, ఎల్లమ్మ కథ, కొలాటము, భజనలు, వీది నాటకాలు,రంగస్థల కళాకారులు, వాస్తు. జ్యోతిష్యము, ఆయుర్వేదము, యోగ. గ్రామీణ వైద్యము, సామాజిక సేవ, క్రీడలు, పర్యావరణ పరిరక్షణ, ఉద్యోగ. ఉపాధ్యాయ. విద్యార్థి. గ్రామీణ, మురికి వాడల అభివృద్ధి, గ్రామస్థాయి. పట్టణ స్థాయి. ప్రజా ప్రతినిదులు ప్రత్యేక అవసరాలు కల పిల్లలకు సేవలందిస్తున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయులు,ఫిజితేరేపిస్టు, స్పీచ్ థెరపీ స్ట్ లు, సామాజిక సేవ, వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన వారు ఈ జాతీయ పురస్కారాలు కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు ఉగాది జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం 14 ఏప్రిల్ 2024. గుంటూరు లో జరుగుతాయని తెలిపారు వివరాలకు 9441178030 ?? ఫోన్ లో సంప్రదించ వచ్చని దరకాస్తులు మార్చి నెలాఖరు వరకు స్వీకరిస్తానని తెలియ చేశారు.

## రేపే ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్ట నున్న మురుగుడు లావణ్య



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని పలు గ్రామాల్లో ప్రారంభోత్సవ కార్యక్రమాలకు మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ పార్టీసమన్వయకర్త మురుగుడు లావణ్య తో పాటు శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లురానున్నట్లు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు తెలిపారు. దుగ్గిరాల మండలంలోని పెనుమూలి గ్రామంలో గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాలు ప్రారంభంతోపాటు చిలువూరు, తుమ్మపూడి దుగ్గిరాల ,మోరంపూడి ,చిన్నపాలెం, చుక్కపల్లి వారి పాలెం, నల్ల మేకల వారి పాలెం గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు వైయస్సార్ పార్టీ నాయకులు తెలిపారు .ఈ ప్రారంభోత్సవం కార్యక్రమాలతో పాటు మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా దుగ్గిరాల మండలమునకు రానుండటంతో మండలంలోని వైయస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు భారీగాతరలివస్తున్నట్లుగా తెలుస్తుంది.

## సెయింట్ లారెల్స్ స్కూల్ లో ప్రపంచ సుస్థిర శక్తి దినోత్సవ సైన్స్ ఎగ్జిబిషన్

గుంటూరు, మేజర్ న్యూస్ : స్థానిక ఆర్టీసీ కాలనీ లోని సెయింట్ లారెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ప్రపంచ సుస్థిర శక్తి దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులచే 250 సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించి సందర్శకులకు విద్యార్థులు వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ సుస్థిర శక్తి దినోత్సవంను సూచిస్తూ సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీ, ఎలక్ట్రికల్ ఎనర్జీ, న్యూక్లియర్ ఎనర్జీ,కి సంబంధించిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. దీనితో పాటు అయోధ్య రామమందిరం తో పాటు అన్ని మతాల దేవాలయాలకు సంబంధించిన చరిత్రను వివరిస్తూ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇస్రో రాకెట్ లాంచర్, ఇన్ క్రేడిబుల్ ఇండియా, హ్యూమన్ రిప్రొడక్షన్ సిస్టం, యాసిడ్ రైన్ వర్కింగ్, ఓటర్ పోలింగ్ బూత్ నమూనా, గ్లోబల్ వార్మింగ్ ప్రాజెక్ట్, చంద్రయాన్ వర్కింగ్ పద్ధతి, వంటి వివిధ రకాల అద్భుత



ప్రాజెక్టులను ప్రదర్శించరు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్ లు ఎంతో దోహదపడతాయని అన్నారు. ముఖ్యంగా తరగతి గదిలో చదువుకున్న పాఠ్యాంశాలను ప్రయోగ రూపంలో తయారు చేయడం ద్వారా విద్యార్థులకు దానిపై పూర్తి అవగాహన ఏర్పడి సులువుగా అర్థం చేసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మంచి సైన్స్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ లో విద్యార్థులచే వివిధ రకాల అద్భుత ప్రాజెక్టులను ఏర్పాటు చేసిన స్కూలు యాజమాన్యాన్ని విద్యార్థులను వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సెయింట్ లారెల్స్ స్కూల్ కరస్పాండెంట్ మేకల రవీంద్ర మాట్లాడుతూ 2వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులచే సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించి విద్యార్థులు చక్కగా వివరించిన తీరు అద్భుతంగా ఉందని అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో సైన్స్ పట్ల ఒక పూర్తిస్థాయి అవగాహనను కల్పించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయటం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మేకల శేషకుమారి, సాయి శ్రీకర్, కళ్యాణి, తేజ స్కూల్ డైరెక్టర్ సురేష్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ గుంటూరు ఈస్ట్ ప్రెసిడెంట్ భాను ప్రసాద్, గుంటూరు వెస్ట్ ప్రెసిడెంట్ నర్రా రాజేష్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల చేతిలో జగన్ రెడ్డికి రాజకీయ సంహారం తప్పదు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైసీపీ ప్రభుత్వంలో అన్నివిధాలా మోసానికి , దగాకి గురైన బీసీల ఆగ్రహ జ్వాలలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి రాజకీయ సంహారం తప్పదని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు కోవెలమూడి నాని ఆధ్వర్యంలో బీసీ నాయకురాలు గల్లా మాధవి నేతృత్వంలో జయహెూ బీసీ సభకై ఏర్పాటు చేసిన వాహనశ్రేణిని ఏర్పాటుచేశారు. వీటిని మంగళవారం శ్రీనివాసరావుతోటలో టీడీపీ , జనసేన జెండాలు ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశ చరిత్రలోనే ఇంతవరకు జరగని స్థాయిలో జరుగుతున్న జయహెూ బీసీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారని తెలిపారు. గత ఎన్నికల్లో బీసీలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక వారికి జగన్ రెడ్డి చేసిన ద్రోహం క్షమించరానిదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీ యువత, విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బీసీలకు అగ్రపీటం వేసేందుకు టీడీపీ జనసేన ఉమ్మడి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆళ్ళ హరి తెలిపారు. కార్యక్రమంలో 22 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు షేక్ నాగూర్ , జనసేన డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ , ఆదాం , కోలా మల్లి , జిలాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి .ఎస్సై బి.మహేంద్ర



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని దుగ్గిరాల ఎస్సై బి .మహేంద్ర అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలను మంగళవారం మండల గ్రామాల్లో చేపట్టారు. సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నిక లు ప్రశాంతంగా జరిగేలా చర్య లు తీసుకుంటున్నామన్నారు .దీనిలో భాగంగా దుగ్గిరాల మం డలంలోని దుగ్గిరాల సబ్ ఇన్స్పె క్టర్ బి.మహేంద్ర ఆధ్వర్యంలో తుమ్మపూడి ,చిలువూరు, కంఠం రాజు కొండూరు గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూ డీ ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. పోలీసులు భద్రత కల్పిస్తారని, ప్రజల్లో ఆలోచన కల్పించాలనే. ఉద్దేశంతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు .సమస్యాత్మక గ్రామాల్లో భద్రత దళాలు పహారా ఉంటుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు సాయుధ బలగాలసే కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ మహేంద్ర అన్నారు .ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలని ఎన్నికల నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేంద్ర హెచ్చరించారు. మొత్తం 30 మంది బలగాలు కవాతు నిర్వహిం చగా ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్తార్‌ల, కానిస్టేబుల్స్ సురేష్, ప్రసాద్, గోపి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 25వ వార్డులో తెలుగుదేశం పార్టీ జనసేన పర్యటన



పొన్నూరు మేజర్ న్యూస్ : అభివృద్ధి అంటూ జరిగితే తెలుగుదేశంతోనే సాధ్యమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె నాగ సాయి వైదీప్తి పేర్కొన్నారు.పొన్నూరు పట్టణంలోని 25వ వార్డులో మంగళవారం పర్యటించారు . తెలుగుదేశం పార్టీ మరియు జనసేన ప్రకటించిన బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ, %ు% సూపర్ 6 లోని సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి కరపత్రాలు పంచుతూ ప్రజలకు కలుస్తూ వైఎస్ఆర్ పార్టీ అరాచకాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీలో అభివృద్ధి ఏ విధంగా సాధ్యమవుతుందో వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో జనసేన ప్రస్థానం చారిత్రకం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో అవినీతి , బంధుప్రీతి , కులపిచ్చితో కలుషితమైన రాష్ట్ర రాజకీయాల్లో జనసేన ప్రస్థానం చారిత్రాత్మ కమని నగర జనసేన అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. ఈ నెల 14 న జనసేన పార్టీ 10 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లండన్ లోనూ , బిర్మింగాంలో జనసైనికులు వేడుకలు నిర్వహిం చనున్నారు. ఈ సందర్భంగా ఆవిర్భావ వేడుకలకు సంబంధించిన గోడప్రతులను మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నా మాతృభూమి పై మక్కువతో రాష్ట్రంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎన్నారైలను ఆయన అభినందించారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన జనసేన పార్టీకి ఆరంభం నుంచి పూర్తి మద్దతు ఇస్తూ పార్టీకి అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ నేపథ్యంలో ఈ నెల 9 న లండన్ లో , 10 న బిర్మింగాంలో జనసేన ఆవిర్భావ వేడుకలు జరపడం ఎంతో ముదావహం అని నేరేళ్ళ సురేష్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నగర ఉపాధ్యక్షుడు చింతా రేణుకారాజు, నగర కమిటీ సభ్యులు మిద్దె నాగరాజు, పులిగడ్డ గోపి, డివిజన్ అధ్యక్షులు గద్దం రోశయ్య, శాంతికుమార్, యజ్జు రాజేష్ ఖన్నా, పులిగడ్డ నాగేశ్వర రావు , సురేష్ , జగ్గా శేషగిరిరావు , శివనాగేశ్వరరావు , చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుడు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై మంగళవారం అణ్ణన్ స్వామి రచించిన శ్రీ వేంకటేశ సుప్రభాతం లోని నాలుగవ భాగంపై ఆధ్యాత్మిక ప్రవచన జరిగింది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, సహాయకార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు కె.వి. కోటేశ్వరరావు ప్రవచనం చేస్తూ మానవ జన్మ అతి దుర్లభమైనదని, మానవ జన్మ వచ్చిందే భగవత్ ప్రాప్తి కోసం అన్నారు. భగవంతుని పొందాలంటే జ్ఞానం కావాలి ఆ జ్ఞానాన్ని అందించేవాడే సద్గురువు అన్నారు. దైవాన్ని దర్శింపచేసేవాడే గురువు అందుకనే గురువు సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపం అయ్యారన్నారు. జీవితానికి అర్థము, పరమార్థము తెలియకపోతే అది నిరర్థకం అన్నారు. కార్యక్రమంలో మన్నవ రవిప్రసాద్, టీ.సి. కేశవరావు, మురికిపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

# దళిత బహుజన బంధువు డొక్కా మాణిక్య వరప్రసాద్



గుంటూరు, మేజర్ న్యూస్ : దళితుల బహుజన బంధువు డొక్కా మాణిక్య వరప్రసాద్ అని దళితుల పక్షాన నిలబడి దళితుల అభివృద్ధి అభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ దళితులు పక్షాన నేనున్నానని దళిత సమాజంలో మనో ధైర్యాన్ని నింపిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అని క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మద్దూ ప్రేమ జ్యోతి బాబు పేర్కొన్నారు. మంగళవా రం డొక్కా మాణిక్య ప్రసాద్ జన్మదిన సంద ర్భంగా గుంటూరులో ఆయన నివాసం నందు కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ప్రేమ జ్యోతి బాబు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మంత్రిగా కొనసాగిన కాలంలో తన బాధ్యతను సక్రమంగా నిర్వహించి తాను పనిచేసిన సమయంలో అనేక మంది దళిత ప్రజలకు ప్రాంతాలకు అతీతంగా సాయం కోరి వచ్చిన ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సహకారాలు అందించే మంచి మనసున్న వ్యక్తి డొక్కా వరప్రసాద్ అని రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపుతో అందరితో ఆప్యాయంగా పలకరిస్తూ అందరి మన్ననలను పొందుతూ కుల మతాలను గౌరవిస్తూ అందరి వాడు డొక్క అని పిలిపించుకునే స్థానాన్ని గుంటూరు జిల్లా లో ఏర్పాటు చేసుకున్న వ్యక్తి అని అటువంటి వ్యక్తి రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో దళితుల అభివృద్ధి అభ్యున్నతికి తోడ్పాటు అందించే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత ప్రజా సంఘాల నాయ ుకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# జయహో బీసీ - పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా డా. పెమ్మసాని బయలుదేరగా, లక్ష్మీపురం నుంచి తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి నసీర్ కూడా తమ ర్యాలీతో కలిసి భారీ ఊరేగింపుగా ' జయహో బీసీ' కార్యక్రమానికి బయల్దేరి వెళ్లారు. లక్ష్మీపురం నుంచి జిన్నా టవర్ సెంటర్, బీ ఆర్ స్టేడియం రోడ్డు మీదుగా ఎన్టీయార్ సర్కిల్, బస్టాండ్, ఆర్టీసీ కాలనీ, ఆటోనగర్ గుండా జాతీయ రహదారి పైకి వాహన ర్యాలీ చేరుకుంది. చిన, పెద కాకాని మీదుగా నాగార్జున యునివర్సిటీ ఎదురుగా ఏర్పాటు చేసిన సభాస్థలి వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం సభలో పాల్గొన్న పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి శ్రావణ్ కుమార్ కలిసి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడికి పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

# వైసిపి మండల పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా షేక్ బాషీద్



పెదకాకాని మేజర్ న్యూస్ :పెదకా కాని మండలం పెదకాకాని మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్య క్షులుగా పెదకాకాని గ్రామానికి చెందిన షేక్ బాషీద్( ఏటీఎం) నియమితులయ్యారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ఈ మేరకు నియామకం పత్రాలను భాషిత్ కు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా భాషీద్ మాట్లాడుతూ పెదకాకాని మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను సమన్వయం చేసుకొని పార్టీ పురోభివృద్ధికి కృషి చేస్తానని పొన్నూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించే విధంగా కృషి చేస్తానని అన్నారు తన నియామకానికి సహకరించిన పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకటరావు సైకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు బాషీద్ను అభినందించిన వారిలో పెదతా కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు సుంకర కృష్ణారెడ్డి ఆలపాటి రాఘవ ఆలా ప్రసాద్ అంజిబాబు షరీఫ్ ఎంపీటీసీ గుల్జార్ షేక్ మదర్ తదితరులు ఉన్నారు

# ముస్తాబవుతున్న వెల్వడం బాలకోటేశ్వర స్వామి శివాలయం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** వెల్వడం గ్రామములో ఎన్నో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన బాలకోటేశ్వర స్వామి (శివాలయం) వారి దేవాలయం తిరునాళ్ళు ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం ను పురస్కరించుకొని మూడురోజుల పాటు అంగరంగవైభవంగా జరుగుతాయి. ఈ తిరునాళ్లకు చుట్టుప్రక్కల అనేక మండలాల నుండి లక్షమందికి పైగా భక్తులు దర్శించుకొని పునీతులవుతారు. ఈ సంవత్సరం మరికొన్ని కొత్త ముస్తాబాలతో సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. సొంతూరు పై మమకారం చూపించే ప్రవాసభారతీయులు, దాతలు కుడుముల కోటా రెడ్డి దంపతులు, 25సం.లుగా బంగారు నగల వ్యాపారంలో మైలవరం పరిసర ప్రాంతాలలో అగ్రగామిగా వెలుగొందుతున్న శ్రీజయలక్ష్మి జ్యూవెలరీ మార్ట్ అధినేత బయ్యన శ్రీనివాస రావు దంపతులు చేయి చేయి కలిపి ఎన్నో సంవత్సరాలుగా గ్రామంలోనుండి శివాలయం వరకు చేరుకొనే దుమ్ము లేచే మట్టి రోడ్ల స్థానంలో సుమారు 50లక్షలతో నూతనంగా తారు రోడ్ నిర్మాణం గావించారు. కీర్తిశేషులు లకిరెడ్డి బాలి రెడ్డి దివ్య ఆశ్శీసులతో మంగళవారం ఉదయం 9గంటలకు ప్రవాస భారతీయులు డాక్టర్ లకిరెడ్డి హనిమి రెడ్డి, లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డితో ప్రారంభోత్సవం చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 20లక్షలకు పైగా వెచ్చించి లకిరెడ్డి జయ ప్రకాష రెడ్డి ఎంతో వ్యయప్రయాసలకోర్చి శివాలయం పరిసరాలను ఎత్తుపల్లాలు లేకుండా చదును చేయించడంవలన కూడా గుడి పరిసరాలు భక్తులకు నయనానందకరంగా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. అలాగే 12 లక్షల రూపాయలతో యరమల సత్యనారాయణ రెడ్డిచే నూతనంగా నిర్మించిన అఖండ హారతి మండపం, 10లక్షల వ్యయంతో లకిరెడ్డి పుల్లారెడ్డి, కుడుముల తిరుమల రెడ్డి గార్లచే నిర్మించిన న్యూ టాయిలెట్స్ వలన ఈ దేవాలయం పరిసరాలు చాలా అభివృద్ధి చెందాయనడం లో ఎటువంటి అతిశయోక్తి కాదు. లకిరెడ్డి పెద్ద పుల్లా రెడ్డి 7లక్షల వితరణతో స్మశాన వాటికలోకి రోడ్ నిర్మాణము కూడా ఈ రోజు ప్రారంబించారు. ప్రారంభోత్సవ అనంతరం జరిగిన సభలో లకిరెడ్డి హనిమిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మంచి పనులు చేయడం వలన మనం సంపాదించిన ధనంకు సార్ధకత ఏర్పడుతుందని, మనం లేకున్నా మనం చేసిన మంచి పనులలో మనం కలకాలం నిలిచుంటామని కావునా గ్రామానికి మీకు చేతనైన సహాయం చేయండని తోటి ప్రవాసభారతీయులకు సూచించారు. లకిరెడ్డి జయప్రకాష రెడ్డి మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమము చేసినందుకు కుడుముల కోటా రెడ్డి, బయ్యన శ్రీనివాసరావులను అభినందించి గ్రామ సర్వతోముఖాభివృధికి అందరం నిరంతరం పాటుపడాలని పిలుపునిచ్చారు. దాతలు కుడుముల కోటా రెడ్డి మాట్లాడుతూ ఈ తారు రోడ్ వలన మన బాలకోటేశ్వర స్వామి దేవాలయంకు మహా శివరాత్రి తిరుణాలకే కాకుండా భక్తులు ఎప్పుడూ వచ్చి మొక్కులు తీర్చుకోవచ్చునని అలాగే ఇతర గ్రామాల నుండి వచ్చే భక్తులకోసం మన గ్రామస్తులు ఈ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా కాపాడాలని కోరారు. అలా చేస్తే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉంటామని తెలియజేసారు మొత్తం ఒక కోటి పది లక్షలతో పలు అభివృద్ధి పనులను పూర్తి చేసి బాల కోటేశ్వర స్వామి తిరుణాలకు కొత్త హంగులు చేయడం వలన ఈ సంవత్సరం భక్తులకు చాలా సంతోషంగా ఉంటుందని తెలియజేసారు. రోడ్ నిర్మాణము గావించిన కాంట్రాక్టర్ శీలం శ్రీనివాస రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సిపి నాయకులు అప్పిడి సత్యనారాయణ రెడ్డి, అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి ప్రవాస భారతీయలు లకిరెడ్డి సిద్దార్థ రెడ్డి, దుంపా వెంకటేశ్వర రెడ్డి, ఎల్ బి ఆర్ సి ఈ ప్రెసిడెంట్ గురాల శ్రీనివాస రెడ్డి, లకిరెడ్డి సుధాకర రెడ్డి, కుడుముల తిమ్మా రెడ్డి, గూడూరు పకీర రెడ్డి, లకిరెడ్డి పెద్ద పుల్లా రెడ్డి, చిన్న పుల్లారెడ్డి, ఐలూరి రాజా రెడ్డి, యరమల శంకర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ, ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి, బాల కోటేశ్వర స్వామి ఆలయ కమిటీ గ్రామస్తులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని తెలిపారు.

## జగ్గయ్యపేటలో సినీనటి అనసూయ భరద్వాజ్ సందడి

### ఆకృతి షోరూంలో ప్రత్యేక చీరల విభాగం ప్రారంభం



**జగ్గయ్యపేట టౌన్, మార్చి 5, మేజర్ న్యూస్:** పట్టణంలో సినీనటి అన సూయ భరద్వాజ్ సందడి చేశారు. కోదాడ రోడ్డులో ఆకృతి షోరూంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక చీరల విభాగాన్ని ప్రభుత్వ విప్ ప్ సామినేని ఉదయభాను సతీమణి విమలాభానుతో కలిసి అనసూయ భరద్వాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రజల ఆత్మీయ త మర్చిపోలేనిదని గతంలో చాలాసార్లు విజయవాడ వచ్చానని జగ్గయ్యపేట మొదటిసారి వచ్చానని ఇక్కడ ప్రజలు చూపించిన అభిమానానికి ధన్యవాదా లు అని వీలున్నప్పుడు జగ్గయ్యపేట వస్తానని అన్నారు. పుష్ప టులో ముఖ్య మైన పాత్రలో నటించాను అన్నారు ఇంకా మంచి సినిమాలతో మీ ముందుకు వస్తానని ఆమె తెలిపారు. విమల భాను మాట్లాడుతూ మంచి చీరల కోసం విజయవాడ వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే ఆకృతి వారు మహిళల కోసం ప్రత్యేక చీరల విభాగాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రారం భోత్సవ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఏర్పాటు చేయడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో ఆకృతి షోరూం వద్దకు చేరుకున్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కేరళ వాయిద్యాలు, ప్రత్యేక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



ఈ కార్యక్రమంలో ఆకృతి నిర్వాహకులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో 21 బ్రాంచులు ఓపెన్ చేసినట్లు ఈ కార్యక్రమంలో ఆకృతి మేనే జర్ హరిచంద్ర, నీలి శెట్టి వాసు, నారాయణరావు, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, భాస్కర రావులు పాల్గొన్నారు.





## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి

### అలజడులు సృష్టించే వారిపై నిఘానేత్రం

### ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా అండగా పోలీస్ ఉన్నాడని తెలిపేందుకే కవాత్ : నందిగామ రూరల్ సీఐ పి చంద్రశేఖర్



**కంచికచర్ల మార్చి 5 మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణకై సాయుధ బలగాలు, రూరల్ పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం నందిగామ రూరల్ సీఐ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక ఓసి క్లబ్ నుంచి చెవిటి కల్లు సెంటర్ మీదగా అరుంధతి కాలనీ పెద్ద బజార్ జుజ్జూర్ రోడ్ వసంత కాలనీ మోడల్ కాలనీ తదితర ప్రాంతాలలో పోలీస్ కవాతు జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏసిపి రవి కిరణ్ సారధ్యంలో రూరల్ పరిధిలోని కంచికచర్ల వీరులపాడు చందర్లపాడు స్టేషన్ లో సిబ్బందితోపాటు పార మిలటరీ దళాలతో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమస్యాత్మకమైన గ్రామాలను గుర్తించామని గత ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అలజడులు సృష్టించే వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా వారికి పోలీస్ అండగా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం, ఎస్సై 2 హైమావతి, వీరులపాడు ఎస్సై మహాలక్ష్మణుడు, చందర్లపాడు ఎస్ఐ ధర్మరాజు,ఏఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన కార్యక్రమం



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా స్థానిక సర్వజనాసుపత్రిలో గల రాష్ట్రీయ బాలస్వస్థ్య కార్యక్రమ విభాగంలో, నవజాత శిశువుల తల్లులకు వినికిడి లోపం కలిగిన చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వజనాసుపత్రి ఈఎన్టీ విభాగాధిపతి డా. అనిత మాట్లాడుతూ పిల్లల్లో వినికిడి లోపాలను గుర్తించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు. పిల్లల వైద్య విభాగాధిపతి డా.గౌరీ మాట్లాడుతూ ఆర్బీయస్కే లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అందించు సేవల గురించి తెలియజేసి వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్బీయస్కే కార్యక్రమ జిల్లా అధికారి డా.హిమబిందు, ఈఎన్ టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. అఖిల, ఆర్బీయస్కే వైద్యాధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గోల్డ్ కన్వెన్షన్ హాల్‌లో మహిళ దినోత్సవ వేడుకలు



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** స్థానిక గోల్డ్ కన్వెన్షన్ హాల్‌లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో జరిగిన మహిళ దినోత్సవ వేడుకలకు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు పేర్ని నాని సతీమణి జయసుధ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ లు మడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారి బస్వాతేజ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** సహాయ ఫౌండేషన్ చేపట్టిన రూ. 15/–లకే భోజనం కార్యక్రమం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పేద ప్రజల దీవెనలు, బందరు ప్రజల ఆశీస్సులతో దిగ్విజయంగా కొనసాగుతుంది. మంగళవారం చిన్నారి శీతాల బస్వాతేజ్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లి తండ్రులు కుటుంబ సభ్యులు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మచిలీపట్నం మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా కాంట్రాక్టర్ మోటేపల్లి రత్నరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజేష్ సహాయ సంస్థ అధ్యక్షులు యం.డి.ఉస్మాన్ బాషా, మీడియా విభాగం కాగిత సాంబ శివరావు, మహిళ విభాగం కార్యదర్శి నూర్జహాన్, ఖాజా, మధు పాల్గొన్నారు.

## వాలంటీర్ల వందనం కార్యక్రమం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరులో వాలంటీర్లకి వందనం కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని నాని, మైలవరం నియోజవర్గ సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల విధులు వారు పడుతున్న శ్రమ జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేయాలని వారి సేవలు ఎనలేని వని కోవిడ్ సమయాల్లో ఎంతగానో సేవ చేశారని ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా నిలిచి వారి సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాయకులు జి కొండూరు మండల జడ్పిటిసి సభ్యులు మందా జక్రధరరావు (జక్రి), జి కొండూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గృహసారథులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో నారి శక్తి వందన్ మారథాన్




**నందిగామ, మార్చి 5, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ వారి ఆధ్వర్యంలో మహి ళ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ కృష్ణకుమారి అధ్యక్షతన నారి శక్తి వందన్ మర దన్. రన్ ఫర్ నేషన్. రన్ ఫర్ మోడీ. అనే కార్యక్రమాన్ని మహిళల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేశం రాష్ట్రం సుభిక్షాలతో వర్ధిల్లుతాయన్నారు.గత పది సంవత్సరాల నుండి స్త్రీల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ స్వచ్ఛభారత్ పేరుతో టాయిలెట్స్ నిర్మాణాన్ని చేపట్టి. ఉజ్వల 2.0. గ్యాస్ పథకాన్ని పెట్టి మహిళలకు సదుపా యాలను కల్పించి. జల జీవన్ మిషన్ ద్వారా మంచినీటి అవసరతను తీర్చి. ముస్లిం మహిళలకు త్రిబుల్ తలాక్ 370 ఆర్టికల్ రద్దు చేసి. చట్టసభల్లో 33% మహిళలకు రిజర్వేషన్ కల్పించినందుకు అనేక విషయాలలో మహిళ లకు సాధికారత చూయించి మహిళల పట్ల శ్రద్ధ చూపించి న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య,కో కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు,. బేటి బచావో బేటి పడావో కన్వీనర్ మేకల రోజా. షేక్ రజియా బేగం, రాయల ఆదిలక్ష్మి. మీడియా స్పోక్స్ పర్సన్ బండారు కేదార్నాథ్ శర్మ, జిల్లా రైతు కిసాన్ అధ్యక్షులు కొత్త సాంబశివరావు, బుర్ర వెంకట్రావు. కందుల మాధవరావు. ఏపూరి శ్రీనివాసరావు,పులిపాటి సత్యనారాయణ, వీసం రాఘవ. తులసి కృష్ణ. ఎర్ర గొర్ల లక్ష్మణ్,వందేమాతరం అశోక్,. మహంకాళి కోటేశ్వరరావు. రమణ. ఉడతా శ్రీధర్, కోట సాంబశివరావు,కోమరగిరి వాచస్పతి,పబ్బతిప్రసాదు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమరావతి అంతా గ్రాఫిక్స్ అన్నారు.. రూ.370కోట్ల రుణం ఎలా తెచ్చారు ?



**గుడివాడ, మేజర్ న్యూస్:** అమరావతి అంతా గ్రాఫిక్స్ అని ఇప్పుడు రూ. 370 కోట్ల రుణం ఎలా తెచ్చారని గు డివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ప్రశ్నించారు. సచివాలయాన్ని తనఖా పెడితే తప్పేంటన్న ఎమ్మెల్యే కొడాలి నాని వ్యాఖ్యలపై టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము మంగళవారం మీడియా ముఖంగా ఫైరయ్యారు. వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పే ప్రతి మాట అబద్ధమేనన్నారు. దారుణంగా వైసీపీ ప్రభుత్వ పాలన సాగుతుంది, ఇక గుడివాడ ఎమ్మెల్యే గురించి చెప్పాల్సిన అవసరం లేదుమహిళ మెడలో పుస్తెలతాడును ఎంత పవిత్రంగా భావిస్తారో, రాష్ట్రానికి సచివాలయం అంత పవిత్రమైనదని రాము పేర్కొన్నారు. అటువంటి సచివాలయాన్ని తాకట్టు పెడితే తప్పేంటంటు కొడాలి నాని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని ఆగ్రహిం చారు. గుడివాడలో ప్రజలకు త్రాగునీరు, రోడ్లు లేక అల్లాడుతుంటే వాటిపై స్పందన ఉండదని, జాతీయ నాయకుడల్లే ఎమ్మెల్యే కొడాలి ఏదేదో మాట్లా డుతాడన్నారు. కొడాలి నాని బ్రతుకే అబద్ధాలు, మోసాలతో నిండిందని, ఇలాంటి సన్నాసులకు వైసిపి నే కరెక్ట్ అని రాము విమర్శించారు.

## రిజర్వేషన్లను తగ్గించిన వైసీపీ భరతం పట్టాలి



**నందిగామ, మేజర్ న్యూస్:** నందిగామ పట్టణం, మండల గ్రామాల నుంచి జయహో బిసి సభకు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు వీరంకి వీరస్వామి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు టీడీపీ జయహో బీసీ కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు.జయహో సభలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తారన్నారు. టీడీపీకి బీసీలే వెన్నెముకని, బీసీలంటేనే టీడీపీ అన్నారు. జగన్ ప్రతీ బీసీ కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు లేకుండా చైర్మన్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో బీసీలపై దాడులు అధికమయ్యాయన్నారు.టీడీపీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమన్నారు. వైసీపీ పాలనలో ఆదరణ కింద 300 పథకాలను రద్దు చేయడంతో బీసీలు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కృష్ణానదిలో మత్స్యకారులు బోట్లను నడుపుకునేం దుకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిన ఘనత వైసీపీ దేనని పేర్కొన్నారు. గొంతుపై పెట్టినా జై తెలుగుదేశం జై చంద్రబాబు అన్న చంద్రయ్య అందరికీ ఆదర్శం కావాలి అన్నారు. బీసీ కులాలకు న్యా యం జరగా లంటే టీడీపీ, జనసేన కూటమిని గెలిపించాలన్నారు. పట్ట ణంలో పట్టణ నాయకులు రైతు పేటలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, శాఖమూరు స్వర్ణలత, మన బోతుల శ్రీరామ శ్రీనివాస చారి, మున్సిపాలిటీ టిడిపి కౌన్సిలర్లు, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# జయహో బీసీ సదస్సుకు వేలాదిగా తరలి వెళ్లిన బీసీ సంఘీయులు





### కార్లు, బస్సులు, బైక్‌లు మొత్తం 400 వాహనాల్లో సదస్సుకు బయలుదేరిన బీసీ సంఘీయులు

### టీడీపీ కార్యాలయం వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ టిడిపి ఇంచార్జ్, అభ్యర్థి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సుకు మంగళవారం మధ్యాహ్నం వేలాదిగా బీసీ సంఘియులు తరలి వెళ్లారు. కార్లు, బస్సులు, బైక్ లు మొత్తం 400 వాహనాల్లో సుమారు 5వేల మందికిపైగా సదస్సుకు వెళ్లినట్టు టీడీపీ శ్రేణులు తెలిపాయి. టిడిపి కార్యాలయం వద్ద జెండా ఊపి ర్యాలీని వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, కృష్ణాజిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ ( కాశి) గుడివాడ నియోజకవర్గ అధ్యక్షుడు అంగడాల శ్రీనివా సరావు, బీసీ సంఘాల నాయకులు పోలగాని కృష్ణయ్య,రెడ్డి అప్పారావు, రామిదేని వేణుబాబు, రెడ్డి షణ్ముఖ, సొంటి శీను, చింతల ప్రసాదరావు, మజ్జాడ నాగరాజు, ఆరేపల్లి పాండు, వంశీకృష్ణ, గోపి, కోడూరు ప్రభు, వంగపండు ఆదినారాయణ, కొండేటి ప్రసాదు, మెరుగుమల బ్రహ్మయ్య, గంటా అజయ్, విజయ్, మాజీ కౌన్సిలర్ పాండురంగారావు, సింగవరపు ప్రభాకర్, కనకారావు, గోపాలకృష్ణ, దేవేంద్రుడు, తిరుపతి, చీకటి సూర్యనారాయణ, అల్లాడ శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, బీసీ సంఘాల నేతలు, వేలాదిగా టిడిపి జనసేన పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## బేటీ బచావో - బేటీ పఢావో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సంబంధించిన విషయాలను అవగాహన తెలియజేస్తూ బాల్యవి వాహాలు చట్టరీత్యా నేరం, బలాలపై లింగిక వేధింపులను అరికట్టడం, సమా న అవకాశాలు - సమాన అధికారాలు, మహిళల ఆత్మ స్థైర్యాన్ని పెంపొం దిస్తూ మనస్వినీ మనసుతో వీని సామూహిక డిస్కషన్లు ద్వారా మహిళల సమస్యలను కౌన్సిలింగ్ ద్వారా అరికట్టడం"బేటీ బచావో - బేటీ పఢావో" గర్భస్థ ఆడశిశువులను కాపాడుదాం బంగారు సమాజాన్ని నిర్మిద్దాం ఆడపిల్ల ల్ని బ్రతికించు ఆడపిల్లల్ని చదివించు అనే నినాదాన్ని ప్రచురించిన వాల్ పోస్టర్‌ను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వెట్రిసెల్వి.కె ఎన్టీఆర్ వారి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఏలూరు ప్రాంతం ఆర్జేడీ శైలజ, ఏ.డీ.లక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా డబ్ల్యూ అండ్ సీడబ్ల్యూ ఈవో జి. ఉమాదేవి, డీసీపీఓ సిబ్బంది పాల్గొన్నారు..

## హ్యాండ్ రైటింగ్‌లో నారాయణ ఇ టెక్నో స్కూల్ ప్రథమస్థానం



**నందిగామ, మార్చి 5, మేజర్ న్యూస్:** ఆంధ్ర, తెలంగాణ రా ష్ట్రాలలో నారాయణ విద్యా సం స్థలలో జరిగిన హ్యాండ్ రైటింగ్ పోటీలలో ప్రథమ స్థానం నంది గామ నారాయణ ఈ - టెక్నో స్కూల్ విద్యార్థులు సాధించారు. నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన యన్.వేదశ్రీ 2వ తరగతి విద్యార్థి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు.1వ తరగతి కి చెందిన బి.హన్విక, 4వ తరగతి కి చెందిన యమ్.మనస్విని, 3 వ తరగతి కి చెందిన ఆర్.పవన్ శ్రీహాస్, 5వ తరగతికి చెందిన కె.హనీల, 6వ తరగతికి చెందిన కె.కార్తీక, వైష్ణవి, 7వ తరగతికి చెందిన కె.హర్షిత, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను యన్టీ ఆర్ జిల్లా ఏజియం.బి., హరీష్, ఆర్ ఐ.పవన్ కుమార్, ప్రిన్సిపాల్ కుమార స్వామి, కో - ఆర్డినేటర్స్ శివ రామకృష్ణ,రోజా అభినందించారు. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ కుమార్ స్వామి అభినందనలు తెలియజేశారు.

# వాంబేకాలనీలో భారీగా టీడీపీలో చేరికలు



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** సింగ్ నగర్ టీడీపీ సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం సెంట్రల్ నియోజకవర్గ 60వ డివిజన్ వాంబేకాలని కు చెందిన బెవర సూరి ఆధ్వర్యంలో టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు,తెలుగుదేశం, జనసేన సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి బోండా ఉమామహేశ్వర రావు సమక్షంలో 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొండా ఉమా జంపాల సాయికుమార్, సురేష్, కొండల దుర్గారావు, కొండల నాగరాజు కి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో చదువుకున్న వారికి, కూలీ పనులు చేసుకునేవారికి, ఉపాధి అవకాశాలు ప్రపంచవ్యాప్తంగా కల్పించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమ నిర్బందానికి వ్యతిరేకంగా, ఈరోజు ప్రజలు, మేధావులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని, ఇందులో భాగంగా ఈరోజు నాయి బ్రాహ్మణులు సంఘం కు చెందిన 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరారని, ఇక ముందు కూడా ఈ చేరికలు పెద్ద ఎత్తున సెంట్రల్ నియోజకవర్గంలో తెలుగు దేశం, జనసేన పార్టీలో ఉంటాయని తెలిపారు. ఈరోజు ఈ సైకో ముఖ్యమంత్రిని దించవలసిన అవసరం ఉందని, ప్రజలు, ప్రతిపక్షాలు మేధావులు, విద్యార్థులు కలిసికట్టుగా పనిచేయాలని, పార్టీలకు అతీతంగా ఈరోజు చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వటం చూస్తుంటే, ఈ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని, సెంట్రల్ నియోజకవర్గంలో ఒక పక్కన తాను, ఇంకో పక్కన, మా కుటుంబ సభ్యులు నిత్యం ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి, ప్రతి ఇంటికి వెళ్తుంటే,ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని, ఇంకొక 45 రోజులు మాత్రమే ఎన్నికలు ఉన్నాయని, తప్పకుండా రానున్నది మన ప్రభుత్వం అని, వారికి ధైర్యం చెప్పారు. ముందు చూపుతో తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ అయిన వారికి బోండా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఎం మల్లేశ్వరరావు, కంచి దన శేఖర్,ఘంటా కృష్ణమోహన్,బుగత శ్రీరాములు,,బెవర ఆనంద్,కాళ్ళ రాము,బుగత శేఖర్, బెల్లని శ్రీను తదితరులు పాల్గొన్నారు.